ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

మియాపూర్: మన సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలు ప్రతీకలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి అన్నారు. మియాపూర్‌లోని దీప్తిశ్రీనగర్ కాలనీలో సంక్రాంతిని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు అనసూయ, కృష్ణకుమారి, వరలక్ష్మి, శారద, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు వాణి, సాంబశివరావు, కస్తూరి తదితరులున్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



రాయదుర్గం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావును బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నాయకులు బుధవారం కలిశారు. నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, నాయకులు, కార్యకర్తలు కలిశారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ . కార్యక్రమంలో దారుగుపల్లి నరేష్, శ్యామ్లెట్ శ్రీనివాస్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆరుట్ల కమలాదేవికి ఘన నివాళి



కమలాదేవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చందానగర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు ఆరుట్ల కమలాదేవి వర్ధంతి సందర్భంగా బుధవారం కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం నూతన సంవత్సరంను పురస్కరించుకొని కళాక్షేత్రంలో తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ బృందం ఆధ్వర్యంలో కళాకారుల ఆటాపాట.. మాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ ఫౌండేషన్ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మొదటి శాసన సభ ఎన్నికల్లో ఆలేరు నుంచి ఎన్నికయ్యారన్నారు. మహిళల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించారన్నారు. ఆమె ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రజిని, కోశాధికారి చెన్నకేశవరావు, అజయ్ కుమార్, వృద్ధాశ్రమం సలహామండలి సభ్యులు డాక్టర్ మండవ గోపిచందర్, రాజేందర్ రావు, తమ్మారెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఏబీకే ప్రసాద్, డాక్టర్ సరస్వతి, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరం.. లక్ష్య సాధన దిశగా..



రాయదుర్గం: కొత్త సంవత్సరం.. కొత్త ప్రతిపాదనలు.. లక్ష్యాల్లో భాగంగా 2025లో తగిన ప్రణాళికలతో ముందుకు సాగుతామంటూ ఆయా ఉన్నత విద్యా సంస్థల అధికారులు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలున్నాయి. కొత్త సంవత్సరంలో వారు తీసుకోబోయే నిర్ణయాలు, అమలు చేయబోయే కోర్సులు, సంస్థల అభివృద్ధికి తీసుకోనున్న నిర్ణయాలపై అధికారులు తమ మనోగతాన్ని వెల్లడించారు. వారి మాటల్లోనే..

ఎన్‌బీఏ గుర్తింపు సాధించడమే..



రాయదుర్గంలోని గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీకి నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు సాధించడమే ఈ సంవత్సరం మా ముందున్న లక్ష్యం. ఇన్‌స్టిట్యూట్‌లో యువతుల సంఖ్య 80 మందికి చేరింది. దీంతో వారిని లంగర్‌హౌజ్‌లోని సంక్షేమ హాస్టళ్లలో వసతి కల్పించాం. వారికి క్యాంపస్‌లోనే హాస్టల్ నిర్మిస్తే క్యాంపస్‌లో ఎక్కువ సమయం గడపడం ద్వారా లైబ్రరీ, ల్యాబ్‌లో నేర్చుకోవడానికి అవకాశం కలుగుతుంది. ముఖ్యంగా లెదర్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు ప్రారంభించడంతో బాలికల సంఖ్య గణనీయంగా పెరిగింది. అందుకే ఈ ఏడాది వారికి సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టాం.

–షేక్ ఎక్బాల్ హుస్సేన్, ప్రిన్సిపల్, జీఐఎల్‌టీ, రాయదుర్గం

సేవా కార్యక్రమాలు చేపడతాం



హెచ్‌సీయూలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 2025లో అనేక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించాం. నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులు, యూత్ ఫెస్టివల్, నేషనల్ అడ్వెంచర్ క్యాంపులు, న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో వాలంటీర్లు పాల్గొనేలా చేయడం లక్ష్యం. అంతేకాకుండా ఇటీవల పటాన్‌చెరు పరిధి లక్డారం గ్రామంలో వింటర్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించాం. అలాగే ప్రత్యేకంగా సమ్మర్ క్యాంప్‌ను నిర్వహించాలని తలపెట్టాం. అంతేకాకుండా హెచ్‌సీయూ క్యాంపస్‌ను గ్రీన్ అండ్ క్లీన్, ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్‌గా మార్చడం.. విరివిగా పచ్చదనం పెంపునకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించడంపై ప్రత్యేక దృష్టి పెడతాం.

–హెచ్‌సీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి కృష్ణయ్య

తిరుగులేని విద్యాసంస్థగా 'ఎస్కీ'ని తీర్చిదిద్దుతాం..



ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాను 2025లో దేశంలోనే ఆదర్శ శిక్షణా విద్యాసంస్థగా మారుస్తాం. ఆర్థికంగా మరింత స్వయం సమృద్ధి సాధించేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. ఇప్పటికే పోస్టుగాడ్యుయేట్ కోర్సులు ఏర్పాటు చేశాం. 2024లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను అమలు చేశాం.ఈ ఏడాది స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను అందుబాటులోకి తేవడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఏడాది మొదటి వారంలోనే 'ఎస్కీ'లోని స్కూల్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ స్టడీస్(ఎస్‌పీజీఎస్) మూడవ స్నాతకోత్సవాన్ని ఏర్పాటు చేశాం. మరింత మంది విద్యార్థులు చదువుకొనేలా ఎస్కీ, ఎస్‌పీజీఎస్‌ను తీర్చిదిద్దాలని భారీ సంకల్పంతో ముందుకుసాగుతున్నాం. వ్యయ నియంత్రణలో భాగంగానే ఇప్పటికే సోలార్ పవర్‌ను వినియోగిస్తున్నాం. అంతే కాకుండా ఎస్కీ ఎస్‌పీజీఎస్‌కు యూనివర్సిటీ హోదా వచ్చేలా ఈ ఏడాది ప్రయత్నిస్తాం.

–డా.రామేశ్వరరావు, డైరెక్టర్, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, గచ్చిబౌలి

పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను రూపొందించడంపై దృష్టి



ఈ ఏడాది ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ రీసెర్చ్ పార్కు (ఐహెచ్ఆర్‌పీ) ఏర్పాటుకు ప్రతిపాదించాం. హెచ్‌సీయూలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ స్కీమ్ ద్వారా రూ.300 కోట్ల నిధులు అడిగాం. ముఖ్యంగా సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ హెల్త్ అండ్ డిసీజ్ సహకారంతో ఏర్పాటు చేయాలని తలపెట్టారు. ముఖ్యంగా ఫార్మా, బయోఫార్మా, మెడ్‌టెక్ పరిశ్రమలను ఆకర్షించడానికి అత్యాధునిక మౌలిక సదుపాయాలతో హెల్త్‌కేర్ రీసెర్చ్ పార్కును నిర్మించడం ద్వారా వినూత్న అనువాద పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాం. జాతీయ, అంతర్జాతీయ వ్యూహాత్మక నెట్ వర్కింగ్/లింకేజీలను సృష్టించడం, నిర్వహించడమే లక్ష్యం. ఇది ఈ ఏడాది మంజూరై, నిధులు విడుదల అయితే హెచ్‌సీయూలో నూతన ఆవిష్కరణలకు మరింత చేయూత లభించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

–ప్రొ.రెడ్డన్న, ఎస్పైర్ బయోనెస్ట్ వ్యవస్థాపక సభ్యుడు, హెచ్‌సీయూ

ఎన్ఈపీ-2020కి కృషి



నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజియన్ పరిధిలో 77 జవహర్ నవోదయ విద్యాలయాలు పనిచేస్తుండగా కొత్తగా కేంద్ర ప్రభుత్వం 8 జేఎన్‌విలు మంజూరు చేయగా అందులో 7 తెలంగాణ రాష్ట్రంలో ఒకటి కర్నాటక రాష్ట్రం బళ్లారిలో ప్రారంభిస్తారు. ఒక్కో జేఎన్‌వీలో 30 ఎకరాలలో భవనాల నిర్మాణం చేపడుతాం.రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తాత్కాలిక భవనాలను ఇస్తారు. జేఎన్‌వీలలో అత్యాధునిక సౌకర్యాలు, నాణ్యమైన విద్య, క్రీడలు, ఇతర రంగాలలో కూడా రాణించేలా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది. పదో తరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రెన్స్‌లకు శిక్షణ ఇస్తాం. అలాగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో స్కూల్ క్లస్టర్, రీజియన్, జాతీయస్థాయి పోటీలలో రాణించేలా తర్ఫీదు ఇస్తాం. ఎన్ఈపీ-2020 లక్ష్య సాధనకు కృషి చేస్తాం.

–టి.గోపాలకృష్ణ, డిప్యూటీ కమిషనర్, ఎన్‌వీఎస్, గోపన్‌పల్లి–శేరిలింగంపల్లి

రోడ్లపై మట్టిదిబ్బలు



లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి 6వ ప్లాట్‌ఫారం వైపు వెళ్లే రోడ్డులో మట్టిదిబ్బలు

శేరిలింగంపల్లి: రోడ్లపై ఉన్న మట్టిని తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి 6వ ప్లాట్‌ఫారానికి వెళ్లే రోడ్డులో పుట్‌పాత్‌పై ఉన్న మట్టిని శుభ్రం చేసి అక్కడే వదిలేశారు. నిత్యం రైల్వే స్టేషన్‌కు వేలాది మంది రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

వివేకానంద స్ఫూర్తి యాత్ర

కేపీహెచ్‌బీకాలనీ: విశ్వ మానవతా సంస్థ ప్రతినిధి శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వివేకానంద స్ఫూర్తి యాత్ర ప్రారంభించారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఖైరతాబాద్, నెక్లెస్‌రోడ్డు, ట్యాంక్‌బండ్, దోమలగూడ, నాంపల్లి వరకు ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలు పెంచటం, ప్రకృతిని కాపాడటం, ప్లాస్టిక్ నిర్మూలించటం, సంస్కారవంతమైన విద్య గురించి అవగాహన కల్పించారు. యువజన దినోత్సవం నాటికి గ్రామ గ్రామానికి వివేకానంద చైతన్య స్ఫూర్తిని నింపే లక్ష్యంతో ఈ సైకిల్ యాత్ర సాగుతుందన్నారు.

నందకిశోరుని కనవే..



మాదాపూర్: నూతన సంవత్సరం సందర్భంగా శిల్పారామం కిటకిటలాడింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్య దర్శకులు కళారత్న కేవి. సత్యనారాయణ శిష్యబృందం అమెరికాకు చెందిన చదలవాడ శ్రీలహ్యాందవి, చదలవాడ శ్రీదవరాలి ,లోహిత చలసాని, అక్షర, వర్షశృతి, శివాత్మిక, జ్యోతిలు కూచిపూడి నృత్యప్రదర్శనతో సందర్శకులను అలరించారు. శ్రీ గణపతిని సేవించరాదే, నందకిశోరుడు, సత్య శ్రీకృష్ణ ప్రణయ గాధ, మోహినీ భస్మాసుర నృత్యరూపకం సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే సంధ్యారాజు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు.



శిల్పారామంలో సందర్శకుల సందడి

అయ్యప్పసొసైటీలో అగ్నిప్రమాదం

మాదాపూర్: ఇన్వర్టర్, బ్యాటరీలు కాలిపోయిన ఘటనలో భవనంలో మంటలు రేగాయి. మాదాపూర్‌లోని అయ్యప్పసొసైటీ వైఎస్ఆర్ కూడలిలో ఉన్న ఓ భవనంలోని ఐదో అంతస్తులో బుధవారం నిపున్ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఐటీ కంపెనీలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం సెలవురోజు కావడంతో ఎవరూ లేరు. తాళం వేసిఉన్న కార్యాలయం నుంచి సాయంత్రం 4 గంటల సమయంలో దట్టమైన పొగలు రావడంతో స్థానికులు అప్రమత్తమై వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఇన్వర్టర్, బ్యాటరీలు కాలిపోవడం వల్ల ప్రమాదం జరిగిందని మాదాపూర్ ఫైర్ ఆఫీసర్ మహ్మద్ ఫైజల్ తెలిపారు. పెద్దగా నష్టం జరగలేదని పేర్కొన్నారు.

రహదారి విస్తరణకు నోటీసులు

శంషాబాద్: ధర్మగిరి రోడ్డు నుంచి కాపుగడ్డ, యాదవబస్తీల మీదుగా జాతీయ రహదారి వరకు ఉన్న రోడ్డును విస్తరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయే వారికి నాలుగైదు రోజులుగా నోటీసులను అందజేస్తున్నారు. విస్తరణలో భాగంగా మొత్తం 208 ఆస్తులను తొలగించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే వందమందికి పైగా నోటీసులను అందజేశారు. 80 ఫీట్ల రహదారి మొత్తం విస్తరణకు రంగం సిద్ధమైంది.

98 వాహనాలు సీజ్..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం రాత్రి కొల్లూరు, రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్ మాట్లాడుతూ మంగళవారం రాత్రి డ్రంకన్‌డ్రైవ్‌లో 98మందిని పట్టుకున్నట్లు తెలిపారు.రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించనిపక్షంలో కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.



నగరంలో పర్యటిస్తున్న హిమాచల్‌ప్రదేశ్ యువ సంఘం బుధవారం గచ్చిబౌలిలోని గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, జీఎంసీ బాలయోగి స్టేడియం, రామానుజుని విగ్రహాన్ని సందర్శించారు .మనూ' అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ మెరాజ్ అహ్మద్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ డైరెక్టర్ నిషా, ఆర్చరీ కోచ్ బ్రిజేష్, డాక్టర్ దానిష్‌ఖాన్ పాల్గొన్నారు – రాయదుర్గం

స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో మహేశ్వరి, చందేరి శారీ ఫెస్టివల్

- ఈనెల 14వ తేదీ వరకు కొనసాగింపు
- ఉదయం 10గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో



ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఆర్ట్‌గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మి తదితరులు

మాదాపూర్: మృగనయిని మధ్యప్రదేశ్ హ్యాండ్‌లూమ్స్ ఎగ్జిబిషన్, సేల్‌ను బుధవారం నిర్వాహకులతో కలసి ప్రారంభించారు. ఈనెల 14వ తేదీ వరకు ప్రదర్శన అందుబాటులో ఉంటుంది. ప్రత్యేక డిజైన్‌లతో కూడిన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. బ్లాక్‌ప్రింట్, బెడ్‌కవర్స్, చందేరీ, మహేశ్వరీ, కొన సిల్క్, కెమికల్ ప్రింట్ తదితర చీరలు ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. కొనుగోలుపై 20శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు.

'ఎస్కీ'లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కోల్‌కతా బృందం



'ఎస్కీ'లో నూతన సంవత్సర వేడుకల్లో ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వరావు, కోల్‌కతా అధికారులు

రాయదుర్గం: 'ఎస్కీ' క్యాంపస్‌ను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కోల్‌కతా అధికారులు బుధవారం సందర్శించారు. 'ఎస్కీ' డైరెక్టర్ రామేశ్వరరావుతో సమావేశమయ్యారు, అనంతరం క్యాంపస్‌లోని ఎస్‌పీజీఎస్ కళాశాల ఏర్పాటు, నిర్వహించే కోర్సులు, ఎస్కీలో ఏడాది పొడవునా నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం కాలేజ్ ప్రాంగణంలో 3 నెలల్లో నిర్మించిన సెంచరీ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు అంతర్జాతీయ సమావేశాలు జరిగాయని డైరెక్టర్ రామేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చీఫ్ లక్ష్మీకాంతారావు, అమర్‌నాథ్, రాజారావు, డాక్టర్ జగన్‌మోహన్ రెడ్డి, ఎస్కీ, ఎస్‌పీజీఎస్ కళాశాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ ప్రాంగణంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద జేఏసీ రాష్ట్ర, యూనివర్సిటీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేసి కేలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరం.. ఆలయాలు కిటకిట

గచ్చిబౌలి/రాయదుర్గం/చందానగర్: కొత్త సంవత్సరం శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్ల పరిధిలోని కాలనీలు, బస్తీలలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

రుద్రారం గణేష్‌గడ్డ ఆలయంలో..

పటాన్‌చెరు టౌన్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని రుద్రారం గణేష్‌గడ్డ దేవాలయంతో పాటు పలు ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. ఈఓ లావణ్య, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్‌లు తగు ఏర్పాట్లు చేశారు.

కేరింతల నడుమ ..

రాయదుర్గం: హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని 'మైహోమ్ భుజా' గేటెడ్ కమ్యూనిటీలో వేగ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. మంగళవారం రాత్రి కేరింతల నడుమ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మైహోమ్ భుజ అధ్యక్షుడు నడింపల్లి నానిరాజు, వేగ జ్యువెలర్స్ అధినేత నవీన్‌కుమార్, మణిదీప్, కళ్యాణ్ పర్యవేక్షణలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.



గణేష్‌గడ్డలో.. స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు





శ్యామ్లేట్ వీధిలోని ఊరపోచమ్మ ఆలయంలో భక్తులు



చందానగర్‌లో.. వేంకటేశ్వరస్వామి కల్యాణం



స్వామివారి దర్శనానికి క్యూకట్టిన భక్తులు



టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో..





హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని మైహోమ్ భుజ గేటెడ్ కమ్యూనిటీలో నూతన సంవత్సర వేడుకలు

చిత్తారమ్మ జాతరకు ఏర్పాట్లు ముమ్మరం

17 నుంచి 25 వరకు వేడుకలు



సుభాష్‌నగర్: గాజులరామారంలో వెలిసిన చిత్తారమ్మ దేవి జాతరకు ఆలయం ముస్తాబవుతోంది. ఈ నెల 17 నుంచి 25 వరకు జరుగనున్న అమ్మవారి జాతరకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆలయం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈనెల 17న జరుగనున్న ప్రధాన జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

జాతర విశేషాలు

ఈ నెల 17 నుంచి ప్రారంభమయ్యే చిత్తారమ్మదేవి జాతర 25 వరకు కొనసాగనుంది. 17న గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, అగ్ని ప్రతిష్ట, 18న గవ్యాంత పూజలు, మూల మంత్ర జపం, చండీహోమం, గాజులరామారం గ్రామం నుంచి ఆలయం వరకు పూలఘటం ఊరేగింపు. 19న ప్రధాన జాతర ఉదయం 3 గంటలకు అమ్మవారికి అభిషేకం, 4 గంటలకు విజయ దర్శనం, తలంబ్రాలతో ఒడి బియ్యం, అమ్మవారి పూజలు, బోనాలు, సాయంత్రం గాజులరామారం గ్రామం నుంచి పోతరాజుల విన్యాసాల మధ్య చిత్తారమ్మ దేవి ఊరేగింపు, 20న రంగం దివ్యవాణి, 21, 22, 23, 24 తేదీల్లో కుంకుమార్చన, 25న అన్నదానంతో జాతర ముగియనుంది.



చిత్తారమ్మ జాతరకు తరలివచ్చిన జనసందోహం (ఫైల్)